క్లుప్తంగా

అక్రమ మద్యం స్వాధీనం



పట్టుబడిన మద్యంతో సెబ్ పోలీసులు

కోసిగి: మండలంలో అక్రమ మద్యంపై విస్తృతంగా దాడులు నిర్వహించినట్లు సెబ్ ఎస్ఐ రమేష్ బాబు శుక్రవారం తెలిపారు. మూగలదొడ్డి క్రాస్ రోడ్డు వద్ద రూట్ వాచ్ నిర్వహిస్తుండగా కోసిగికి చెందిన షేక్ రబిరసూల్, పోతుల ముత్తన్న, గంధాలం రామాంజనేయులు రెండు బైక్‌లపై 24 బాక్స్‌ల్లో 2304 ఒజరిన ల్ ఛాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నామన్నారు. రెండు బైక్‌లు సీజ్ చేసి ముగ్గురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు. అలాగే కడదొడ్డి గ్రామంలో ఒక వ్యక్తి 5 బాక్సులలో 480 టెట్రా ప్యాకెట్స్ తరలిస్తుండగా స్వాధీనం చేసుకున్నామని, కాగా నిందితుడు పారిపోయాడని తెలిపారు. తోవి వినోద్ కుమార్‌గా గుర్తించి సు నమోదు చేశామని వివరించారు.

7 బాక్సుల మద్యం పట్టివేత

ఎమ్మిగనూరురూరల్: సెబ్ సర్కిల్ పరిధిలో మంత్రాలయం మండలంలో భారీగా కర్ణాటక మద్యంను పట్టుకున్నట్లు సెబ్ సీఐ భార్గవరెడ్డి తెలిపారు. ఆయన శుక్రవారం సాయంత్రం స్థానిక సెబ్ కార్యాలయంలో మాట్లాడుతూ.. మంత్రాలయం మండలం బూదూరు, సూగురు, కల్లుకుంట గ్రామాలకు వెళ్లే నాలుగు రోడ్ల కూడలి వద్ద వాహనాల తనిఖీ చేపట్టగా బైక్‌పై అక్రమంగా తరలిస్తున్న కర్ణాటక మద్యం పట్టుబడినట్లు చెప్పారు. నిందితులు రాయచూర్ జిల్లా గందాలం గ్రామానికి చెందిన నాగరాజు, వీరేష్‌లను అరెస్ట్ చేసి వారి నుంచి ఏడు బాక్సుల్లో 672 (90 ఎంఎల్) ఒరిజినల్ చాయిస్ డీలక్స్ విస్కీ టెట్రా ప్యాకెట్లు, బైక్‌ను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పట్టుబడిన మద్యం విలువ దాదాపు రూ.68,000 ఉంటుందని తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా మేజిస్ట్రేట్ రిమాండ్‌కు ఆదేశించినట్లు చెప్పారు. సర్కిల్ పరిధిలో ఎవరైనా అక్రమంగా మద్యం తరలిస్తున్నట్లు తెలిస్తే తన సెల్ నెంబర్ 94409 02579కు సమాచారం ఇవ్వాలని కోరారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



మంత్రాలయం : స్థానిక తుంగభద్ర నది పుష్కరఘాట్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృత్యువాత పడ్డాడు. విషయం తెలుసుకున్న ఎస్ఐ గోపీనాథ్ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. అయితే మృతుడి వద్ద ఎలాంటి అడ్రస్ పత్రాలు లభ్యం కాలేదు. వడదెబ్బ లేదా గుండెనొప్పితో మృత్యువాత పడినట్లు భావిస్తున్నామని ఎస్ఐ తెలిపారు. చామనఛాయ రంగు ఉండి వయసు 55–60 ఏళ్ల వయస్సు ఉండే మృతుడు తెల్లని చొక్కా, లుంగీ ధరించాడు. కాషాయం, నీలి, తెలుపు చెక్స్ తువాల్ వేసుకున్నాడు. మృతదేహాన్ని ఎమ్మిగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎవరైనా గుర్తిస్తే సెల్ 9121101152 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పంది దాడిలో బాలికకు గాయాలు



తల్లి సరోజతో గాయపడిన ఉషశ్రీ

కోసిగి: స్థానిక ఎన్టీఆర్ కాలనీలో నివాసం ఉంటున్న రమేష్, సరోజ దంపతుల కుమార్తె ఉషశ్రీ అనే విద్యార్థినిపై పంది దాడి చేసి గాయపరిచింది. ఆ విద్యార్థిని చౌడేశ్వరి స్కూల్‌లో 1వ తరగతి చదువుతోంది. శుక్రవారం మధ్యాహ్నం పాఠశాల నుంచి ఇంటికి వచ్చింది. భోజనం చేసి ఇంటి సమీపంలో దుకాణంలో తినుబండారాలు కొనుగోలు చేసేందుకు వెళ్లగా పంది విచక్షణ రహితంగా దాడి చేసి ఆరు చోట్లు కరచి తీవ్రంగా గాయపరిచింది. అప్రమత్తమై కుటుంబ సభ్యులు ఆదోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

నివాళి



వీఆర్ఓ మృతదేహానికి పూలమాల వేస్తున్న మురళీమోహన్ రెడ్డి

కోసిగి: మండలంలోని జంపాపురం గ్రామానికి చెందిన వీఆర్వో ఎస్. రాఘవేంద్ర (40) గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలిసిందే. శుక్రవారం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తరఫున వైఎస్సార్ సీపీ మండల ఇన్‌చార్జ్ పి.మురళీమోహన్ రెడ్డి మృతదేహంపై పూలమాల ఉంచి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే తహసీల్దార్ మురళీ ఆదేశాల మేరకు ఆర్ఐలు తిక్కస్వామి, శ్రీరాములు, సర్వేయర్ బసవరాజు, జూనియర్ అసిస్టెంట్ గోపాల్, వీఆర్వోలు బసవరాజు, రామాంజి, మారెన్న, శ్రీనివాసులు, బాలస్వామి, ఏసుదాసు నివాళులర్పించారు. రెవెన్యూ కార్యాలయం తరఫున రూ.15వేలు మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

ఆదోని సెంట్రల్: కొటేకల్లు సమీపంలోని అటవీ భూమి నుంచి అక్రమంగా మట్టి తరలిస్తున్న ట్రాక్టర్, జేసీబీని సీజ్ చేసినట్లు అటవీశాఖ ఫారెస్టు రేంజ్ అధికారి తేజశ్విని శుక్రవారం తెలిపారు. ట్రాక్టర్, జేసీబీలు ఎవరికి చెందినవనే విషయాలపై విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

కూటమి కుట్రలను తిప్పికొట్టండి

- సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ రావాలి
- ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



బైచిగేరిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోని రూరల్: బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి కుట్రలను తిప్పి కొట్టాలని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రావాలని, ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ప్రజా ప్రభుత్వాన్ని నెలకొల్పుదామని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆదోని మండలం బైచిగేరి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా గ్రామంలోని అంబాభవానీ దేవాలయంలో పూజలు చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేకు గ్రామస్తుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. పూలవర్షం కురిపిస్తూ నీరాజనం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గంలోని ప్రతి కుటుంబానికి రూ.3 లక్షల వరకు లబ్ధి చేకూర్చినట్లు తెలిపారు. గతంలో టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేసి చూపించారని తెలిపారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు అందించారన్నారు. అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. పేదల ఆర్థికాభివృద్ధికి చేయూతనిచ్చారని చెప్పారు. ఎలాంటి అవినీతికి తావు లేకుండా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేశారన్నారు. నాడు–నేడు పథకంలో ప్రభుత్వ ఆస్పత్రులు, పాఠశాలల రూపురేఖలు మారిపోయాయని తెలిపారు. ఇచ్చిన మాట మేరకు వృద్ధులకు రూ.3 వేల పింఛన్ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచినట్లు చెప్పారు. ఇన్ని చేసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి సీఎం కావాలా వద్దా అని ప్రజలను అడుగగా కావాలి కావాలి అంటూ గ్రామస్తులు సమాధానం చెప్పారు. ఎమ్మెల్సీ మధుసూదన్, పార్టీ నాయకులు చంద్రకాంత్‌రెడ్డి, మురళీరెడ్డి, రామలింగేశ్వరయాదవ్, గోవర్ధనరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాముడు, ఉరుకుందు, బైచిగేరి సర్పంచ్ మహాదేవ, ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణం రెడ్డి, మాజీ ఎంపీటీసీ ప్రభాకర్ పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపించండి



వృద్ధురాలిని ఓటు అభ్యర్థిస్తున్న వై.ప్రదీప్‌రెడ్డి

పెద్దకడబూరు : సంక్షేమ ప్రభుత్వాన్ని గెలిపిస్తే మరో 5సంవత్సరాలు ప్రతి గడపకు సంక్షేమం అందించడంతో పాటు గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని వైఎస్సార్ సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం మండలంలోని బసలదొడ్డి, సాయంత్రం హులికన్వి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటిని తట్టి కరపత్రాలు అందించి గత 5సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల గురించి వివరించి, గ్రామంలో చేపట్టిన అభివృద్ధిని వివరించారు. ఈ పథకాలు, అభివృద్ధి కొనసాగించుకోవాలంటే మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించాలని కోరారు.

మూడు ముక్కలాట ఆడుకుంటారు

అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ప్రదీప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో తిరిగి జగనన్నే ముఖ్యమంత్రి అవుతాడన్నారు. టీడీపీ అధినేత రాష్ట్రాభివృద్ధికి సొంత నిర్ణయాలు తీసుకోలేడన్నారు. మేనిఫెస్టోను మోదీ ఆమోదం పొందిన తరువాతే నిర్ణయం తీసుకుంటారని, ఇలా చిన్న అంశాలకే ఢిల్లీ చుట్టూ తిరిగే వీరు భవిష్యత్‌ను బంగారుమయం చేస్తామంటే నమ్మాలా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో ప్రజలకు కష్టం రాకుండా జగనన్న కాపాడారని, దీంతో జనం సంతోషంగా ఉన్నారన్నారు. మూడు పార్టీలు రాష్ట్రంతో మూడుముక్కలాట ఆడేందుకే జట్టుగా కలిశాయని విమర్శించారు. బీసీల పేరుతో గెలిచేందుకు యత్నిస్తున్నారని, అసలు బీసీలకు అధిక ప్రాధాన్యతనిచ్చింది వైఎస్సార్‌సీపీ అని గుర్తు చేశారు. అందుకే వారంతా మా పార్టీకి అండగా నిలుస్తున్నారని, కుట్రలతో ఓట్లు పొందలేదని చెప్పారు.కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల అధ్యక్షుడు రామ్మోహన్‌రెడ్డి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు విజయేంద్రరెడ్డి, సర్పంచ్ బుడ్డ అంజనమ్మ, మాజీ ఎంపీపీ రఘురాముడు, నాయకులు గజేంద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, శివారెడ్డి, జాము మూకయ్య, పూజారి ఈరన్న, బుడ్డా శ్రీరాములు, లంకారెడ్డి, హనుమయ్య, మల్లేష్, అశోక్, పులి హనుమంతుడు, బుడ్డా నారాయణ, అర్లప్ప, బసన్న, హేమంత్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి





పింజారి గేరిలో ఇంటింటి ప్రచారంలో ప్రియాంకరెడ్డి, హనుమాన్ నగర్‌లో ప్రచారం చేస్తున్న జయమ్మ

కౌతాళం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటు వేయాలని కాచపురం సర్పంచ్, మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి సతీమణి వై. జయమ్మ కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా జగద్గురు ఖాదర్‌లింగస్వామి దర్గాలో ప్రత్యేక ఫాతెహాల అనంతరం కూతురు ప్రియాంకరెడ్డి, ప్రదీప్‌రెడ్డి భార్య అనూషమ్మ, పార్టీ మండల కన్వీనర్ ప్రహ్లాదాచారి, మండల నాయకులతో కలిసి గ్రామంలో ప్రచారం చేపట్టారు. ఈసందర్భంగా ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని, నాల్గవసారి బాలనాగిరెడ్డిని ఎమ్మెల్యేగా ఎన్నుకోవాలని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే కుటుంబ సభ్యులకు గ్రామ మహిళలు ఘన స్వాగతం పలికి పసుపు, కుంకుమ, గాజులతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరేష్, వైస్ ఎంపీపీ బుజ్జిస్వామి, కో ఆప్షన్ మెంబర్ మహబుబ్‌సాబ్, సర్పంచ్ పాల్‌దినకర్, ఉప సర్పంచ్ తిక్కయ్య, నాయకులు దాట్ల సుబ్బారాజు, రాఘవేంద్రరెడ్డి, వడ్డెరాము, భీమేష్, అబ్దుల్ సమద్, మాజీ సర్పంచ్ అవతారం, ఇద్రూస్, ఉరుకుంద ట్రస్టుబోర్డు డైరెక్టర్ వెంకోబ, వులిగయ్య, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పలువురు నాయకులు పాల్గొన్నారు. కాగా ముందుగా పూజల నిమిత్తం దర్గాకు వెళ్లగా ధర్మకర్త సయ్యద్ మున్నపాషా చిష్టీ స్వాగతం పలికి ప్రత్యేక ఫాతెహాల అనంతరం వారిని సత్కరించారు.



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిక

ఆదోని రూరల్: మండలంలోని బైచిగేరి గ్రామంలో టీడీపీకి చెందిన 10 కుటుంబాలు శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. వీరిలో పటేల్, గోపాల్‌సింగ్, విశ్వనాథ్‌సింగ్, ఉజ్జిసింగ్, రతన్‌సింగ్, కిసాన్‌సింగ్, మహేందర్‌సింగ్, శివసింగ్, భగవత్‌సింగ్, కిరణ్, తిలక్ తదితరులు ఉన్నారు. సీఎం జగనన్న సిద్ధాంతాలు మెచ్చి పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేస్తామని చెప్పారు. వైఎస్సార్‌సీపీ నాయకులు కృష్ణారెడ్డి, రాజేంద్రప్రసాద్, సర్పంచ్ మహాదేవ పాల్గొన్నారు.

వలంటీర్ల రాజీనామా



రాజీనామాలు చేసిన వార్డు వలంటీర్లు



ఎంపీడీఓకు రాజీనామా పత్రాలను అందజేస్తున్న వలంటీర్లు



రాజీనామా చేసిన 19వ వార్డు వలంటీర్లు

కౌతాళం: వలంటీర్లపై విపక్షాలు చేసిన ఆరోపణలకు రాజీనామా చేస్తున్నట్లు వలంటీర్లు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం 11మంది వలంటీర్లు రాజీనామా సమర్పించారు. మండల కేంద్రమైన కౌతాళంకు చెందిన ఇద్దరు, తోవి గ్రామానికి చెందిన 9మంది వలంటీర్లు ఎంపీడీఓ రఘునాథ్‌గుప్తాకు రాజీనామా పత్రాలు అందజేశారు.

16 మంది రాజీనామా

ఆదోని రూరల్: మండలంలోని గణేకల్, నారాయణపురం గ్రామాలకు చెందిన 16 మంది గ్రామ వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు. ఈ మేరకు ఇన్‌చార్జి ఎంపీడీఓ విజయశేఖరరావుకు రాజీనామా పత్రాలను అందజేశారు. గణేకల్‌కు చెందిన అంజినమ్మ, వెంకటలక్ష్మి, నాగప్ప, మూకయ్య, నరసప్ప, బంగారుబాబు, మల్లేష్, భవానీ, అలాగే నారాయణపురం గ్రామానికి చెందిన సావిత్రి, శ్రీనివాసులు, మహేష్, చక్రధర్, నీలకంఠ, గౌతమి, సింధు, దేవి రాజీనామా చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ తమను అవహేళన చేస్తూ కించపరచడం వల్లే రాజీనామా చేసినట్లు చెప్పారు.

ఆదోని టౌన్: ఆదోని నియోజకవర్గంలో గ్రామ, వార్డు వలంటీర్ల రాజీనామాల పరంపర కొనసాగుతూనే ఉంది. వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేస్తున్నామని వలంటీర్లు చెబుతున్నారు. అయితే వలంటీర్ల రాజీనామాతో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయో లేదోనని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఆదోని పట్టణంలో 55 మంది వలంటీర్లు, గ్రామీణ ప్రాంతాల్లో 13 మంది రాజీనామా చేశారు. 19వ వార్డులో జయమ్మ, సుశీల, భాగ్య, గిరిరాజులు, మధురవాణి, రవికుమార్, మహబూబి, మౌనిక, శ్యామలాదేవి, అరుణాభాయి, జనార్దన్, లోకేష్, సౌభాగ్య, 38వ వార్డులో వీరేష్, మంజుల, లక్ష్మి, మహేష్ రాజీనామా చేశారు.

- 22వ వార్డులో వంశీ, మనోహర్, ఉమా, ఈరమ్మ, ఝాన్సీ, వినోద్, మహబూబ్‌బీ, శబరి, యేలేషమ్మ, నిర్మల, కావేరి, మాధవి, పద్మ, వినోద్, భీమా, ఆలీ, నవీన్, ఈరమ్మ, గీత, సుధారాణి, ఈ.గీత రాజీనామా చేశారు.

చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు



సెబ్ పోలీసులకు సూచనలిస్తున్న సెబ్ జోన్-4 డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్

ఎమ్మిగనూరురూరల్: సరిహద్దు చెక్‌పోస్టుల వద్ద నిరంతరం తనిఖీలు చేపట్టాలని అనంతపురం సెబ్ జోన్-4 డిప్యూటీ కమిషనర్ విజయశేఖర్ ఆదేశించారు. ఆయన శుక్రవారం సాయంత్రం స్థానిక సెబ్ కార్యాలయంను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని సరిహద్దు చెక్‌పోస్టులైన పంచలింగాల, సుంకేసుల, బాపురం, పెద్దహరివాణం, మాధవరం చెక్‌పోస్టుల నిఘా పెంచాలని సూచించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే మద్యాన్ని అరికట్టాలని ఆదేశించారు. నేరచరిత్ర కలిగిన వారిని బైండోవర్ చేయాలన్నారు. సెబ్ సీఐలు భార్గవ రెడ్డి, రవిచంద్ర, ఎస్ఐ సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యార్థుల హవా



గీతాంజలి, విజయలక్ష్మి ఖాజాబీ



ప్రతిభ చాటిన అక్షరశ్రీ కళాశాల విద్యార్థులతో అధ్యాపకులు



వీరాంజనేయులు

ఆదోని సెంట్రల్: ఇంటర్మీడియెట్ ఫలితాల్లో పలువురు ప్రభుత్వ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఆదోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో మొత్తం 289 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 131 మంది పాసయ్యారు. సీనియర్ ఇంటర్‌లో 166 మందికి గాను 96 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి.సంజన్న తెలిపారు. సెకండ్ ఇయర్ బైపీసీలో తస్లిమా 934 మార్కులతో సత్తాచాటినట్లు తెలిపారు. జనరల్ కేజీబీవీలో జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 33 మందికి గాను 18 మంది పాసయ్యారు. గీతాంజలి 436/500 మార్కులను సాధించింది. సీనియర్ ఇంటర్‌లో 18 మందికి 8 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విజయలక్ష్మి 921 మార్కులను సాధించింది. మైనార్టీ కేజీబీవీలో జూనియర్ ఇంటర్ రిటైల్ మేనేజ్‌మెంట్ కోర్సులో 13 మంది విద్యార్థులకు 10 మంది పాసయ్యారు. సీనియర్ ఇంటర్‌లో 10 మందికి ఏడుగురు పాసయ్యారు. జూనియర్ ఇంటర్‌లో ఖాజాబీ 427/500 మార్కులు, సీనియర్ ఇంటర్‌లో సమీరా 900/1000 మార్కులను సాధించినట్లు ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు అంజలిదేవి, శాంతి తెలిపారు. జ్యోతిర్మయి జూనియర్ కళాశాలలో కైసర్ జాహన్ 464/470 (ఎంపీసీ), మనోహర్ 456/470 మార్కులను సాధించారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో విరాంజనేయులు 979/100 మార్కులను సాధించి సత్తా చాటాడు. లిఖిత, తిమ్మప్ప, ఎంఈసీలో నందివర్ధన్, నాశీన్ అరా, హీనా ప్రతిభ చాటినట్లు కళాశాల అధ్యక్షుడు గోవిందరాజులు, కరస్పాండెంట్ మురళీబాబు, ప్రిన్సిపాల్ వీరేష్ తెలిపారు. విశ్వనారాయణ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్‌లో లీనా వసుందర (హెచ్ఈసీ) –948, లక్ష్మీ (ఎంపీసీ) –862, మానస (సీఈసీ)– 837 మార్కులను సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో గౌస్‌బాషా 453, మల్లేశ్వరి 420 మార్కులను సాధించారని ప్రిన్సిపాల్ కె. మల్లికార్జున తెలిపారు. అక్షరశ్రీ కళాశాలలో ఎంపీసీలో జయశ్రీ 465, క్రిష్ణశ్రీ 464, సీనియర్ ఎంపీసీలో నిఖిత 984 మార్కులను సాధించారు. జూనియర్ ఇంటర్ బైపీసీలో శంకస్ అలియా 429, సీనియర్ బైపీసీలో ఇందు 983 మార్కులతో సత్తా చాటారు.

పేదింటి ఆణిముత్యాలు



ఇందు



శిరీష

ఆదోని రూరల్: నిరుపేద కుటుంబంలో పుట్టిన ఇద్దరు పేదింటి అమ్మాయిలు శుక్రవారం వెలువడిన ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో మెరిశారు. ఆదోని పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌కు చెందిన బొబ్బిలి, రేణుక దంపతుల కుమార్తెలు ఇందు, శిరీష. ఇద్దరూ పట్టణంలోని అక్షరశ్రీ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ చదివారు. ఫలితాల్లో ఇందు 983 మార్కులు, శిరీష 969 మార్కులతో సత్తాచాటారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మాట్లాడుతూ.. తాము కూలీకి పోతే తప్పా పూట గడవని పరిస్థితి అని, తమ పిల్లలకు పదో తరగతిలో మంచి మార్కులు రావడంతో అక్షరశ్రీ జూనియర్ కళాశాలలో సీట్లు ఇచ్చారన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి సాయంతో తమ పిల్లలను చదివించుకున్నట్లు తెలిపారు. తమ పిల్లలు అత్యుత్తమ మార్కులు సాధించడం సంతోషంగా ఉందన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ



ధనలక్ష్మి వీరేష్ కృష్ణవేణి రహీమున్నీసా మహేష్ విశాలాక్షి ఉమామహేశ్వరి



నరేంద్ర

కౌతాళం: ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఇంటర్మీడియెట్ ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం పరీక్షల్లో 33శాతం ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో కేవలం 13శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు. 89 మందిలో 12మంది ఉత్తీర్ణత సాధించారని, ద్వితీయ సంవత్సరంలో 73 మంది పరీక్షలు రాయగా 24మంది పాసయ్యారని చెప్పారు. బైపీసీలో ఎం.ధనలక్ష్మి వెయ్యికి 814మార్కులు, సీఈసీలో ఎన్.వీరేష్‌కు733, ఎంపీసీలో కృష్ణవేణి 713మార్కులు సాధించిందన్నారు. మొదటి సంవత్సరం బైపీసీలో ఎ.రహీమున్నీసా 374 , సీఈసీలో మహేష్ 421మార్కులు సాధించారని వివరించారు.

పెద్దకడబూరు : ఇంటర్ ఫలితాలలో స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. మొదటి సంవత్సరంలో 71మందిలో 90.15శాతంతో 64మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో విశాలాక్షి 447, బైపీసీలో ఉమామహేశ్వరి 423, ఎంఈసీలో నరేంద్ర 417, సీఈసీలో భవాని 437మార్కులు తెచ్చుకున్నారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో మల్లికార్జున 951, బైపీసీలో గాయత్రి 926, ఎంఈసీలో భూమిక 849, సీఈసీలో సువర్ణ 864మార్కులు సాధించారని చెప్పారు. కస్తూర్బా పాఠశాలలో మొదటి సంవత్సరంలో మొత్తం 17 మందిలో ముగ్గురు ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరం ఏడుగురిలో ఒక్కరు మాత్రమే పాసయ్యారు.

కోసిగి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 105 మంది పరీక్ష వ్రాయగా 46 మంది విద్యార్థులు పాసై 43.81శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో సూరుపోగు లోకేష్ 964 మార్కులు సాధించాడు. ప్రథమ సంవత్సరంలో 185 మందిలో 34 మంది పాసై 18.38 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో సూరుపోగు రమేష్ బైపీసీలో 398 మార్కులు సాధించాడు. ఏపీ మోడల్ స్కూల్‌లో ఫస్టియర్‌లో 58 మందిలో 45 మంది పాసై 77.59 శాతం, ద్వితీయ సంవత్సరంలో 39 మంది పరీక్షలు రాయగా 27 మంది పాసై 69.23 శాతం ఉత్తీర్ణత స్థాంచినట్లు ప్రిన్సిపాల్ సమీరా రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీలో ఎస్. సుశీల 897, బైపీసీలో అక్షిత 890 మార్కులు సాధించారన్నారు. కస్తూర్బా పాఠశాలలో ఒకేషనల్ ప్రీ స్కూల్ ట్రైనింగ్ ద్వితీయ సంవత్సరంలో మహాలక్ష్మీ 938, ప్రథమ సంవత్సరంలో రాణి 414 మార్కులు సాధించారని స్పెషల్ ఆఫీసర్ షబానా అజ్మన్ తెలిపారు. 95 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు.



సాల్ఫియా, సుప్రియా

మంత్రాలయం : మండలంలోని చిలకలడోణ కేజీబీవీ పాఠశాలలో ఒకేషనల్ ఎంఎల్‌టీ ద్వితీయ సంవత్సరంలో 33 మంది విద్యార్థినులకు గానూ 28 మంది పాసై 84.84 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు స్పెషల్ ఆఫీసర్ శాంతిసాయి తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 36 మంది పరీక్షలు రాయగా 25 పాసై 69.44 శాతం ఉత్తీర్ణత లభించిందన్నారు. ద్వితీయ సంవత్సరంలో సుప్రియ 943, ప్రథమ సంవత్సరంలో సాల్ఫియా 459 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు.



భవాని మల్లికార్జున గాయత్రీ సూరుపోగు లోకేష్ సూరుపోగు రమేష్ మహాలక్ష్మీ రాణి

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆదోని అర్బన్: నియోజకవర్గంలో శనివారం విద్యుత్ మరమ్మతులు, స్తంభాల మార్పు కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏడీఈ పురుషోత్తం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు విద్యుత్ ఉండదని.. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కౌతాళం: ఆదోని 133 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు ఉండటంతో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ నర్సప్ప శుక్రవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఉదయం 7 నుంచి 9గంటల వరకు సరఫరా ఉండదని చెప్పారు.

పోస్టల్ బ్యాలెట్‌కు నేడు తుది గడువు

ఆలూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ఓటు కోసం దరఖాస్తు చేసుకునేందుకు శనివారం తుది గడువు అని ఆలూరు అసెంబ్లీ ఎన్నికల అధికారి రామునాయక్ శుక్రవారం ప్రకటనలో వెల్లడించారు. ఎన్నికల విధులకు హాజరయ్యే ప్రభుత్వ అధికారులందరూ ఫారం–12 దరఖాస్తులను రిటర్నింగ్ అధికారికి లేదా ఆలూరు తహసీల్దార్ కార్యాలయంలో సాయంత్రం 5 గంటలలోగా అందజేయాలన్నారు. ఎన్నికల విధులకు కేటాయించిన ఉత్తర్వుల కాపీ, ఓటరు కార్డు జిరాక్స్ కాపీలు దరఖాస్తుకు జత చేయాలని తెలిపారు.